www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 30 మార్చి 2024

5

కాకినాడ

నేటి నుంచి పిఠాపురంలో పవన్ పర్యటన

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచార యాత్రకు శనివారం శ్రీకారం చుట్టనున్నారు. వారాహి విజయభేరి యాత్ర పేరిట నిర్వహించనున్న ఎన్నికల ప్రచారం కోసం శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు కు పవన్ కళ్యాణ్ పిఠాపురం చేరుకుంటారు. స్థానిక పురుహూతికాదేవి ఆలయం, దత్త పీఠాలను దర్శిస్తారు. మాజీ ఎంఎల్ఎ వర్మ నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అవుతారు. అక్కడి నుంచి పిఠాపురంలో తన బసకు చేరుకుంటారు. సాయంత్రం 5 గంటలకు చేబ్రోలు, రామాలయం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారు. ఎన్నికల ప్రచారంలో తొలి సభ చేబ్రోలు నిర్వహిస్తున్న తరుణంలో అక్కడ సభకు అవసరమైన ఏర్పాట్లనునాయకులు చురుగ్గా చేస్తున్నారు.

పెరిగిన ఎండలు.. వేడెక్కిన రాజకీయం..

- 38 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు
- బయటకు రాని జనం
- జోరుగా అభ్యర్థుల ప్రచారం

వెలవెలబోతున్న పిఠాపురం పట్టణం అంబేద్కర్ సెంటర్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఒకపక్క రాజకీయ వేడి, మరోపక్క మండుతున్న ఎండలు కాకినాడ జిల్లా రాజకీయాలను మరింత హీటెక్కిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా అభ్యర్థులు ఊరూవాడ ప్రచారం ముమ్మురంగా చేస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. సంక్షేమ పథకాలను చూసి మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటెయ్యండి అని అధికార పక్ష అభ్యర్థులు ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి పడకేసిందని, అవినీతి, అక్రమాలు ఎక్కువయ్యాయని వచ్చే ఎన్నికల్లో తమను గెలిపిస్తే అంతకంటే ఎక్కువ సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే, అభివృద్ధి చేసి చూపిస్తామంటూ విపక్ష కూటమి అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. రాజకీయాలపై ఆసక్తితో భగభగా మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా కార్యకర్తలు, అభిమానులు తమకిష్టమైన పార్టీల వెంట తిరుగుతున్నారు.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

మార్చి చివరిలో మండుతున్న ఎండలతో జిల్లా జనం అట్టుడి పోతున్నారు.అధిక ఉష్ణోగ్రతలు నమోద వుతుండడంతో బెంబేలెత్తుతున్నారు. రోజురోజుకు భానుడు ఉగ్రరూపం దాల్చడంతో ఉష్ణోగ్రతలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. శుక్రవారం జిల్లా గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలు నమోదయ్యాయి. దీంతో బయటకు వెళ్లాలంటే జనం జంకుతున్నారు. ఈ ఏడాది ఎండలు గతం కంటే ఎక్కువగా ఉంటాయని వాతా వరణ శాఖ అ ధికారులు ఇప్ప టికే హెచ్చ రి కలు జారీ చేశారు. రాబో యే వారం రోజుల్లో తీవ్రత మరింత ఎక్కు వగా ఉంటుం దంటూ చెబు తున్నారు. ప్రధానంగా కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట, తుని పట్టణాల్లో ప్రజలు మండుతున్న ఎండలకు విలవిలలాడుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఉదయం 9 గంటలు దాటిందంటే ఇంట్లో నుంచి బయటకు రావడానికి ప్రజలు జంకుతున్నారు. ఎండలు బయపెడుతుండడంతో తప్పనిసరి ప్రయాణాలు మాత్రమే చేస్తున్నారు. మధ్యాహ్నం ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.మార్చి నెలలోనే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెక్కాడితేనే గాని డొక్కాడని కార్మికులు, వ్యవసాయ, ఉపాధి కూలీలు, పశువుల కాపరులు సాధారణ ప్రజలు, భవన నిర్మాణ రంగ కార్మికులు, చిరు వ్యాపారులు ఇలా సామాన్య వర్గాలకు చెందిన వారు భానుడి ప్రభావానికి ఎక్కువగా లోనవుతున్నారు. ఏ రోజుకారోజు పనికి వెళితేనే గానీ పూట గడవని పరిస్థితిల్లో వీరు ఉంటున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటే అవకాశాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి, వేడి సెగలు, ఉక్కబోత ప్రభావం ఎండలో పనిచేసే వారు, తిరిగేవారు, వద్దులపై మరింత తీవ్రంగా ఉండే అవకాశాలున్నాయి.

శీతల పానీయాల వైపు

ఎండలు, వడగాల్పుల నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతలపానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. జ్యూస్ సెంటర్లు, కూల్ డ్రింక్ షాపులు, ఐస్ క్రీమ్ పార్లర్, కొబ్బరి బొండాలు, చెరకురసం బళ్ల వద్ద ప్రజల రద్దీ ఎక్కువయ్యింది. పట్టణాలు, నగరాలు ప్రధాన కూడళ్లలో జ్యూస్ సెంటర్ తోపాటు ఇతర శీతలపానీయాల దుకాణాలు కొత్తగా వెలిశాయి. ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు గొడుగులు ఇతర రక్షణ కవచాలను ధరించి పని చేయాలని లేకుంటే ఉదయం,సాయంత్రం సమయాల్లో మాత్రమే తమ పని చేసుకునేలా వెసులుబాటు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

సదస్సు కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి- తాళ్లరేవు

కాకినాడలో శనివారం నిర్వహించే పౌరచట్ట సవరణ, అనర్థాలు అంశంపై జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పౌరసత్వ సవరణ చట్టం తీసుకువచ్చి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ఐక్యతను దెబ్బతీసి ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉందని ఈ పౌరసత్వ సవరణ చట్టం వల్ల ఏమీ అనర్థాలు వస్తాయో తెలియజేయడం కోసం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సదస్సుకు వివిధ ప్రజాసంఘాల నాయకులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. టి.ఈశ్వరరావు, వి.ఏడుకొండలు, వి.శ్రీనివాసరావు, పి.గోపాలకృష్ణ, టి.రాంబాబు, కె.వెంకటరమణ పాల్గొన్నారు.

గడియారాలను అందజేస్తున్న ప్రసాదరావు

గడియారాల అందజేత

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడలో యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం అసోసియేట్ అధ్యక్షురాలు నాగమణి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. రాబోయే యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు జయప్రదంగా జరగడానికి సహకరించాలని కోరారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ.ప్రసాదరావు రూ.10 వేలతో 4 గోడ గడియారాలను యుటిఎఫ్ హోమ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిరామ్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి వర్మ, జిల్లా కార్యదర్శులు పెద్దిరాజు, దేవి, గోవిందరాజులు పాల్గొన్నారు.

కలెక్టర్‌గా జె.నివాస్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-కాకినాడ

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న నివాస్

కాకినాడ జిల్లా కలెక్టర్‌గా జె.నివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తొలుత ఆయనకు జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఒ డాక్టర్ డి.తిప్పేనాయక్ వివిధ శాఖల జిల్లా అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూలు ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నిక ప్రవర్తన నియమావళి పటిష్టంగా అమలు చేయడంతో పాటు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. అభ్యర్థులకు కావలసిన అనుమతులు అన్నీ ఇస్తూ, ప్రజలకు ఏ సౌకర్యాలు కల్పించాలో వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. ఇసి నిబంధనల ప్రకారం రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఏ విధంగా అనుమతులు ఇవ్వాలో, ఎన్నికల ప్రచారం, నామినేషన్ ప్రక్రియ, ప్రచారం అనుమతులు ఎప్పుడు చేసుకోవాలి వంటి తదితర వాటిని ప్రణాళిక ప్రకారం చేపడతామన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. జెడ్‌పి సిఇఒ ఎ.శ్రీరామ చంద్రమూర్తి, నగర పాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు, ఆర్‌డిఒ ఇట్ల కిషోర్, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, కుడా విసి కృష్ణమూర్తి, సమాచార శాఖ డిడి డి.నాగార్జున, కలెక్టరేట్ ఎఒ జి.ఎస్ఎస్ శ్రీనివాసు, వివిధ విభాగాల అధిపతులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

8న సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన

ప్రజాశక్తి-కాకినాడ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జీవితం కృషిని వివరిస్తూ హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ రూపొందించిన సంఘం శరణం గచ్ఛామి నృత్య రూపకాన్ని ఏప్రిల్ 8న సూర్యకళా మందిరంలో ప్రదర్శిస్తున్నట్టు పలు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం ఇంద్రపాలెం వంతెన అంబేద్కర్ విగ్రహం వద్ద నాటక ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే పేరెన్నికగన్న నాయకుడని తెలిపారు. ఆయన బాల్యంలో, యవ్వనంలో పడిన కష్టాలు, దేశం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన కృషి, తపన ఈ నాటకం లో చూడవచ్చున్నారు. సిఐటియు, యుటిఎఫ్, జెవివి, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ వంటి ప్రజా సంఘాలు సంయుక్తంగా ఈ నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రవి చక్రవర్తి, జెవివి జిల్లా అధ్యక్షుడు కెఎంఎంఆర్ ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు జివిఎస్.వర్మ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి, ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్తిరాజు, కోశాధికారి మలకా వెంకట రమణ, నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, రూరల్ కన్వీనర్ టి.రాజా, ఐద్వా కార్యదర్శి కె.నాగజ్యోతి, కెవిపిఎస్ నాయకులు కటారి పద్మనాభం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంజి.సూరిబాబు, నగర అధ్యక్షుడు ఎ.సంజయ్, శ్రామిక మహిళా నేతలు చంద్రమళ్ల పద్మ, నర్ల ఈశ్వరి, ఇ.చంద్రావతి, సిహెచ్.వేణు, డివైఎఫ్ఐ నాయకులు పి.దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

ఆదిత్య రెడ్‌క్రాస్ వాలంటీర్లకు విసి అభినందన

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల రెడ్ క్రాస్ వాలంటీర్లను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విసి ప్రొఫెసర్ కె.పద్మరాజు అభినందించారని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. వాలంటీర్లు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడమే కాక ఏటా దినోత్సవాల పెరేడ్‌లో చక్కని ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ కార్యాలయంలో చైర్మన్ వైడి.రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆదిత్య డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ వింగ్ వాలంటీర్లను ప్రొఫెసర్ పద్మరాజు అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, మానసిక, శారీరక దఢత్వానికి ఈ విధమైన సంఘ సేవా కార్యక్రమాలు ఉపయోగపడతాయని చెప్పారు. ఆదిత్య డిగ్రీ విద్యార్థులు ఆల్ రౌండ్‌గా తమ ప్రతిభ చూపుతున్నారని అభినందించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంశాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సిఎస్ సెక్రటరీ శివకుమార్, ఆదిత్య అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దివాకర రావు, రెడ్ క్రాస్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

శిక్షణ తరగతుల్లో బోధిస్తున్న వర్మ

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యుటిఎఫ్ హోమ్‌లో 3 రోజులు పాటు జరుగుతున్న విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు ఈ తరగతులన ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి రోజు శాస్త్రీయ దక్పథం, సమాజం పరిణామం క్రమం గురించి జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జిఎస్‌ఎచ్‌పి.వర్మ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ దక్పథం పెరగడం ద్వారా మాత్రమే సమాజ సమగ్ర అభివద్ధి సాధ్యం అవుతుందన్నారు. శాస్త్రీయ దక్పథం పెంపొందించడం, సంస్కరణ స్ఫూర్తిని పెంపొందించడం ప్రతి పౌరుని ప్రాథమిక బాధ్యత అన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కోల్పోతున్నారన్నారు. ఈ విధానం విద్యను కాషాయీకరణ చేస్తుందన్నారు. ఈ విద్యా విధానాన్ని రద్దు చేసి శాస్త్రీయ విద్యా విధానం ప్రవేశం పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్‌గా జిల్లా కమిటీ సభ్యులు సంజయ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వాసు, గోపాల్, వంశీ, జయరామ్, దినేష్, అభిషేక్, భాస్కర్, వర్ణిక, సుష్మ, విద్యా, లావణ్య పాల్గొన్నారు.

'పిఠాపురంలో ఎంపీ గీత అవినీతి'

ప్రజాశక్తి-పిఠాపురం

వైసిపి నియోజవర్గ అభ్యర్థిని వంగా గీత 30 రోజుల్లో రూ.7 కోట్లు అవినీతికి పాల్పడినట్టు మాజీ ఎమ్మెల్యే వర్మ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. మున్సిపాలిటీలో 8 పోస్టులు అమ్మేసిన ఘనత గీతకే చెందు తుందన్నారు.ఎన్నికల సమయంలో పాత తేదీలు వేసి స్వయంగా సంతకం చేసి అమరావతికి పంపారని, మున్సిపల్ అధికారులు, గీత కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారన్నారు. గొల్లప్రోలు నగర పంచాయతీలో కూడా అడ్వాన్సులు తీసుకు న్నారన్నారు. ఈ పోస్టులు ఇప్పుడే ఎందుకు వేయాలని ప్రశ్నించారు. అరబిందో కంపెనీ నుండి సిఎస్ఆర్ నిధులు అధికంగా చూపించారని, మందుల కంపెనీలకు పర్మిషన్ ఇచ్చి టెండర్ వారే వేస్తారు కాబట్టి ముందుగానే 30 శాతం కమిషన్‌కు మాట్లాడుకున్నారన్నారు. మున్సిపాలిటీలో పోస్టుల వ్యవహారం, అవినీతిపై ఎలక్షన్, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో రెడ్నం భాస్కర్‌రావు, చిన్న, శ్రీను, కౌన్సిలర్ అల్లవరపు నగేష్, పంపనబోయిన అన్నపుర్ణ, కోళ్ల బంగారుబాబు, రాయుడు శ్రీను, మాజీ కౌన్సిలర్లు ఎ.సత్తిబాబు, వి.సురేష్, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

పవన్ వెంటే జనసేన కేడర్ అంతా

ప్రజాశక్తి- తాళ్లరేవు

ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలంతా తమ అధినేత పవన్ కళ్యాణ్ వెంటే ఉంటామని ప్రతిన బూనారు. తనకు సీటు ఇవ్వలేదని ఇప్పటివరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పని చేసిన పితాని బాలకృష్ణ రాజీనామా చేసి వైసిపిలోకి వెళుతున్నట్టు ప్రకటించిన నేపథ్యంలో పి.మల్లవరంలోని డిజిబికళ్యాణ మండపంలో శుక్రవారం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు అత్తిలి బాబూరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీతోనే ఉంటామని ముక్తకంఠంతో తెలిపారు. ముమ్మిడివరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు గెలుపునకు కృషి చేస్తామని వెల్లడించారు. పవన్ కళ్యాణ్ ఎవరిని నియమిస్తే వారి ద్వారా పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దింశెట్టి పురుషోత్తం, మోకా బాల ప్రసాద్, దూళ్ల స్వామి నాయుడు, విఆర్ఎన్‌బి.ప్రసాద్, ముత్యాల జయలక్ష్మి, గిడ్డి రత్నశ్రీ, విళ్ల వీర, గుడాల నాని, పుండరీష్, రంబాల రమేష్, గుద్దటి జమ్మి, రాయపురెడ్డి బాబి, బాలరాజు, సుంకర రామచంద్రరావు, పుణ్యమంతుల సూరిబాబు, వంగా త్రిమూర్తులు పాల్గొన్నారు.

వ్యవసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-కోటనందూరు

యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలని జెవివి, మద్యపాన పోరాట వ్యతిరేక సమితి సభ్యుడు నాగభూషణ్ రావు పిలుపు ఇచ్చారు. స్థానిక యువకులకు మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలను వివరించి, మద్యానికి అలవాటు పడి విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని, కుటుంబాలు విచ్ఛిన్నమైపోతున్నాయని వివరించారు. ఎన్.సూర్య నారాయణ. కె.సింహాచలం, వి.తరుణి, జి.ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడలో జెండా ఆవిష్కరిస్తున్న వనమాడి, చిక్కాల

కాకినాడ తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సీట్లు పంపిణీ చేశారు. **సామర్లకోట** టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పార్టీ నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, బలుసు వాసు, యార్లగడ్డ చిన్ని, గొల్తి సత్తిరాజు, గోల్తి సత్యనారాయణ, సోమేశ్వరరావు, అందుగుల జార్జ్ చక్రవర్తి, తాతపూడి కృష్ణబాబు, కాపవరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** టిడిపి కాకినాడ రూరల్ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ వలసపాకలులోని స్వగహంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి, జనసేన పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, బుంగా సింహాద్రి, పాలిక ఉషా రాణి, పలివెల త్రిమూర్తులు, లోవ బాబు, నరసింగరావు, యాళ్ల రాజా, బొజ్జా భవాని సాంబశివరావు, ప్రకాష్, లోవరాజు, మేడిశెట్టి యేసు, పంపన బుజ్జి, తాతపూడి రామకృష్ణ, అచ్యుత్, వెంకటేశ్వరరావు, దొరబాబు పాల్గొన్నారు. కటకంశెట్టి వెంకట ప్రభాకర్ ఆధ్వర్యంలో కాకినాడ జిపిటి ఎదురుగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవు వెంకన్న, మట్ట ప్రకాష్ గౌడ్, కొల్లాబత్తుల అప్పారావు, కొండ వినయ్, బచ్చుల కామేష్ పాల్గొన్నారు. **జగ్గంపేట** టిడిపి కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దాపర్తి సీతారామయ్య, సత్తి సదాశివరెడ్డి, అడబాల భాస్కరరావు, పిలా మహేష్, నండ్ల చిరంజీవి, నేదూరి గణేష్, అరటా పోలీస్, కొండ్రోతు శ్రీను, పాల్గొన్నారు. **తాళ్లరేవు** టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గం అభ్యర్థి దాట్ల సుబ్బరాజు స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్టా త్రిమూర్తులు, నడింపల్లి వినోద్, పిల్లి సత్తిబాబు, ఎం.గంగ సూర్యనారాయణ, పొన్నమండ రామలక్ష్మి, టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, ఉంగరాల వెంకటేశ్వరరావు, ముత్యాల జయలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-కాకినాడ

సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ జె.నివాస్

జిల్లాలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించే విధంగా రిటర్నింగ్ అధికారులు పని చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ జె.నివాస్ అన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సెలవుపై వెళుతున్న గత కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లాతో కలిసి ఆర్‌ఒలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక శాతం ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఆర్‌ఒలు ఓటర్లకు విస్తత అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లు జాబితా, ఇపి రేషియో, జెండర్ రేషియో, పోలింగ్ కేంద్రాల వివరాలు, లోకేషన్లు, సెక్టార్లు, రూట్లు తదితర వివరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. టెంపరరీ స్ట్రాంగ్ రూములు, స్టోరేజ్ పాయింట్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, కౌంటింగ్ సెంటర్లో ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారు అందులో చేసిన వసతులు తదితర వాటిపై చర్చించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన వివిధ టీములపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గాలవారీగా అందుబాటులో ఉన్న ఇవిఎంల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 85 సంవత్సరాల పైబడిన ఓటర్లు, వికలాంగ ఓటర్లు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పిఠాపురం ఆర్‌ఒ జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, తుని ఆర్‌ఒ కెవి.రామలక్ష్మి, ప్రతిపాడు ఆర్‌ఒ ఎ.శ్రీనివాసరావు, కాకినాడ రూరల్ ఆర్‌ఒ, ఆర్‌డిఒ ఇట్ల కిషోర్, పెద్దాపురం ఆర్‌ఒ ఆర్‌డిఒ జె.సీతారామారావు, కాకినాడ సిటీ ఆర్‌ఒ, మున్సిపల్ కమిషనర్ జె.వెంకటరావు, జగ్గంపేట నియోజకవర్గ ఆర్‌ఒ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన యువతతో రంగనాగ్

టిడిపిలో పలువురు యువలకు చేరిక

ప్రజాశక్తి - సామర్లకోట

రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి యువత అందరూ ఎన్‌డిఎ కూటమి విజయానికి సహకరించాలని పెద్దాపురం ఎంఎల్ఎ చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్ కోరారు. జి.మేడపాడులో కాకినాడ తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు (శ్రీనుబాబు) ఆధ్వర్యంలో పేపకాయల వారి వీధికి చెందిన పలువురు యువకులు శుక్రవారం టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి రంగనాగ్ ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పేపకాయల అబ్బాయి, శ్రీరాములు, సతీష్, నేరెళ్ల శివప్రసాద్, నల్లమిల్లి వీరబాబు, మాసిన సుబ్బారావు, నక్క శ్రీను ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మళ్ల రామకృష్ణ, మాజీ ఎంపిటిసి కంచుమర్తి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



క్రీస్తు త్యాగాలకు ప్రతీక గుడ్ ఫ్రైడే

ప్రజాశక్తి-కాకినాడ రూరల్, సామర్లకోట, పెద్దాపురం

కాకినాడ రూరల్ పండూలో సిలువ యాత్ర

క్రీస్తు త్యాగాలకు గుడ్ ఫ్రైడే ప్రతీకగా నిలుస్తోందని డాక్టర్ సువర్ణ రాజు పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలను చెడు నుంచి మంచి వైపు నడిపించడం కోసం క్రీస్తు శ్రమించారని తెలిపారు. డి.మాధవీలత మాట్లాడుతూ క్రిస్టియానిటీ మతం కాదని, క్రీస్తును కలిగి ఉండటం అన్నారు. యేసు క్రీస్తు ప్రతి వ్యక్తి దయ, కరుణ కలిగి ఉండటంతో పాటు పరులను గౌరవించమని, ప్రేమించమని బోధించారని అన్నారు. అనంతరం ఎ.రామ్మూర్తి సౌజన్యంతో వృద్ధులకు భోజన వితరణ జరిగింది. అడబాల రత్నప్రసాద్, యనముల రామం, చింతపల్లి సుబ్బారావు, డిఆర్.శ్రీవాత్సవ, డి.అభిషేక్ పాల్గొన్నారు. జాక్సన్ మినిస్ట్రీస్ పెంతుకోస్తు సంఘం పాస్టర్ కె.రవి జయంత్ కుమార్ ఆధ్వర్యంలో పండూరులో శిలువ యాత్ర నిర్వహించారు. సామర్లకోట పట్టణం, మండల పరిధిలో సుమారు వందకు పైగా చర్చిల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకూ క్రైస్తవ చేశారు. ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. యాత్రను వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు ప్రారంభించారు. దవులూరి సుబ్బారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ పాల్గొన్నారు. పెద్దాపురం పట్టణం, మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దివిలి, చదలాడ, తిరుపతి, కాండ్రకోట గ్రామాల్లో క్రీస్తు శాంతి ప్రార్థన మందిరాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వివాహ వయసు వచ్చాకే పెళ్లి చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

శారీరక ఎదుగుదల, మానసిక పరిపక్వతను దృష్టిలో పెట్టుకుని తగిన వివాహ వయసు వచ్చిన తర్వాతనే ఆడపిల్లకు పెళ్లి చేయాలని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నేటి సమాజంలో నెలకొన్న ఆర్థిక అసమానతలు, నిరక్షరాస్యత, ఆస్తి రక్తసంబంధికులకు దక్కాలని, మేనరికం తదితర కారణాలతో బాల్య వివాహాలు జరుగుతున్నాయని అన్నారు. చిన్నతనంలో వివాహం చేయడం వల్ల హార్మోన్ల సమస్యలు, రక్తహీనత, గర్భస్రావాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఒఅందుచేత అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు నిండే వరకు వివాహం చేయరాదన్నారు.

నేరాలు ఘోరాలు

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని ములగపూడిలో శుక్రవారం సత్య దేవా లయన్స్ క్లబ్ నాయకురాలు పర్వత జానకి దేవి పుట్టినరోజు సందర్భంగా గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు పర్వత వివేక్, సత్యదేవ లైన్స్ క్లబ్ నాయకులు పసగడుగుల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆభరణాల చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఈ నెల 17న ఒక కళ్యాణ మండపంలో జరిగిన పెళ్లి వేడుకల్లో బంగారు ఆభరణాలను దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు సర్పవరం సిఐ శ్రీనివాస్ తెలిపారు. సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కళ్యాణ మండపంలో ఈనెల 17వ తేదీన ఒక వివాహానికి పిఠాపురం పట్టణానికి చెందిన నిందితుడు కె.వీర శంకర్ వచ్చాడు. అక్కడ సోఫాపై ఉంచిన హ్యాండ్ బ్యాగ్‌లో నుంచి సుమారు 148 గ్రాముల మూడు బంగారు చైనులు దొంగలించాడు. దీనిపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి సతీష్ కుమార్, డిఎస్‌పి కె.హనుమంతరావు ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితుని గుర్తించి అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారు.

అడవి పంది దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

పటవల గ్రామంలో అడవి పంది సంచరించి దాడి చేయడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ దాడిలో పటవల గ్రామానికి చెందిన మాసగిరి నాగబాబు అనే వ్యక్తి తొడపై అడవి పంది కరవడంతో తీవ్ర గాయం అయింది. గాయాల పాలైన నాగబాబును ఆసుపత్రికి తరలించారు. ఫారెస్ట్ అధికారులు అడవి పంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

పేకాడుతున్న ఆరుగురు అరెస్ట్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పేకాట శిబిరంపై ముమ్మిడివరం పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుండి నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని సిహెచ్.గున్నేపల్లి గ్రామంలో కొబ్బరి తోటలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో శుక్రవారం ఎస్‌ఐ డి.సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.6,810 నగదు మరియు ఐదు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ట్రాన్స్ఫార్మర్ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-గండేపల్లి

పలు గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్ల చోరీకి పాల్పడిన నిందితుని అరెస్ట్ చేసినట్లు ఎస్‌క్మి నౌడు రామకృష్ణ తెలిపారు. ఏలేశ్వరం, గండేపల్లికి చెందిన పెంద్ర ప్రసాద్, అతడి బంధువైన పెంద్ర రవి గండేపల్లి మండలం జెడ్.రాగంపేట ఎర్రంపాలెం, పి.నాయికంపల్లిలో 12 ట్రాన్స్ఫార్మర్లను అపహరించారు. వాటిని అమ్మేందుకు రాజమహేంద్రవరం వెళుతుండగా పెంద్ర ప్రసాద్‌ను అరెస్టు చేశారు. పెంద్ర రవి పరారీలో ఉన్నట్టు ఎస్‌క్మి ఎన్ రామకృష్ణ తెలిపారు.

ఆభరణాలు, నగదు అపహరణ

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట జ్యోతుల నెహ్రూ కాలనీలో గురువారం రాత్రి ఒక ఇంట్లో దొంగలు చొరబడి చోరీకి పాల్పడ్డారు. కాలనీకి చెందిన అడబాల శ్రీను ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం తన బంధువులకు అనారోగ్యంగా ఉందని సామర్లకోట వెళ్లారు. గురువారం రాత్రి వీరు ఇంట్లో లేని సమయం చూసి దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న 10 కాసుల బంగారం, రూ.60 వేల నగదు అపహరించారని తెలిపారు. దీనిపై బాధితులు అడబాల శ్రీను, తన భార్య లీలా కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్టు ఎస్‌క్మి నాగార్జున రాజు తెలిపారు.

పిబి దేవంలో టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -సామర్లకోట

పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ విత్తనాల వెంకట రమణ పెదబ్రహ్మదేవంలో శుక్రవారం తోటకూర శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పాలకుర్తి శ్రీనుబాబ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో సరోజ వాసు, పిట్ట జానకి రామయ్య, మలకల వెంకటేశ్వరరావు, కొరుప్రోలు రవి, బండారు రమేష్, మార్ని భద్రం, రాజా సూరిబాబు రాజు, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

భీమక్రోసుపాలెంలో సుభాష్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం నియోజవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఆయన భీమ క్రోసుపాలెం లో పర్యటించి టిడిపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం తాళ్ల పొలంలోనూ ఆయన ప్రముఖులను కలుసుకున్నారు. మేడిశెట్టి భాస్కరరావు ఆధ్వర్యంలో నరేష్, రేవుదుర్గాప్రసాద్ టిడిపిలో చేరారు.

'గిడ్డి' విజయానికి కృషి చేయాలని పిలుపు

ప్రజాశక్తి -మామిడికుదురు

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన, బిజెపి పి.గన్నవరం నియోజకవర్గ ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ విజయానికి కృషి చేయాలని జెడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు పిలుపినిచ్చారు. శుక్రవారం లూటుకుర్రులో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బోణం బాబు ఇంటివద్ద మండల పార్టీ అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన గిడ్డి సత్యనారాయణను నామన సమక్షంలో నగరం టిడిపి కమిటీ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు సుబ్బారావు, గుబ్బల నర్సింహ పాల్గొన్నారు.

ముగిసిన 'టైగర్ ట్రయింఫ్' సైనిక విన్యాసాలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, కాకినాడ రూరల్

భారత్, అమెరికా భద్రతా దళాల సంయుక్త సైనిక విన్యాసాలు నాలుగో రోజు శుక్రవారం ముగిశాయి. కాకినాడ సముద్ర తీరంలో '2024 టైగర్ ట్రయింఫ్' పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ఇరు దేశాల ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సైనికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నెల 26 నుంచి విన్యాసాలు జరుగుతుండగా శని, ఆదివారాల్లో విశాఖపట్నంలో ముగుస్తాయని అధికారులు చెప్పారు. భారత్‌కు చెందిన ఐఎన్ఎస్ ఐరావత్,

సామగ్రి తరలిస్తున్న హెలికాప్టర్లు

విన్యాసాల్లో పాల్గొన్న ఇండో అమెరికన్ సైనికులు

ఐఎన్ఎస్ కేసరి యుద్ధనౌకలు, అమెరికా నౌకలు, హెలికాప్టర్లు మోహరించి విన్యాసాలు చేపట్టారు. భారత్ నుంచి 700 మంది, అమెరికా నుంచి 400 మంది సైనికులు పాల్గొన్నారు. రెండు దేశాల నౌకల మధ్య క్రాస్ డెక్ హెలికాప్టర్ ఆపరేషన్లు నిర్వహించారు. విన్యాసాలకు సంబంధించిన వివరాలను ఆర్ఎడిఎం మార్టినెజ్, మేజర్ జనరల్ అఖిలేష్ కుమార్ వివరించారు. రెండు దేశాల మధ్య అవగాహన, అనుభవాలను పంచుకునేందుకు ఈ విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో మరింత చొరవతో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

పదవులు పొందిని వారిని అభినందిస్తున్న పార్టీ నాయకులు

వైసిపి నాయకులకు పదవులు

ప్రజాశక్తి- రౌతులపూడి

వైసిపిలో క్రియాశీలకంగా పని చేస్తున్న పలువురు నేతలకు పార్టీ అధిష్టానం పదవులు కట్టబెట్టింది. ఎస్.పైడిపాలకు గొల్లు వెంకటరమణను పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా, ఎ.మల్లవరానికి చెందిన కాకి నానిని జిల్లా కార్యదర్శిగా నియమించారు పదవులు పొందిన వీరిని శుక్రవారం వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరుపుల సుబ్బారావు అభినందించి సన్మానించారు. వీరిని జెడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, సర్పంచులు, ఎంపిటిసిలు అభినందించారు.

ర్యాలీ కరపత్రాలను అవిష్కరిస్తున్న నాయకులు

నేడు సామర్లకోటలో రన్ ఫర్ జీసస్

ప్రజాశక్తి-సామర్లకోట

సామర్లకోట మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎం.సాల్మన్ రాజు, కార్యదర్శి డాక్టర్ వి.జాన్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం ఉదయం 6 గంటలకు స్థానిక సిబిఎం హైస్కూల్ గ్రౌండ్ నుంచి ప్రారంభించి లూథరన్ చర్చి, పోలీస్ స్టేషన్, పెన్షన్ లైన్, మెహర్ కాంప్లెక్స్, మఠం సెంటర్ మీదుగా స్టేషన్ సెంటర్‌కు చేరుకుంటుందని, గాంధీబొమ్మ సెంటర్, బళ్లమార్కెట్, పాత ఎమ్మార్వో సెంటర్, ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి మీదుగా సెంటినరీ బాప్టిస్ట్ చర్చికి చేరుకుని ముగియనున్నట్టు చెప్పారు.

తెలుగుదేశం పార్టీలో పలువురు చేరిక

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని 10, 12 వార్డుల్లో 50 కుటుంబాలు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు సమక్షంలో శుక్రవారం పార్టీలో చేశారు. వీరికి చినరాజప్ప టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మామిడి ఈశ్వరరావు, ముత్యాల శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, కొరిపూరి రాజు, గోపాలకృష్ణ, బొడ్డు ఉదయ్ పాల్గొన్నారు.

వైసిపి విజయానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-రాజోలు

వైసిపి విజయం కోసం కృషి చేయాలని రాజోలు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొల్లపల్లి సూర్యరావు అన్నారు. శుక్రవారం తాటిపాకలో గృహసాంథులు, బూత్ ఇన్ చార్జిలు, కార్యకర్తలకు ఎన్నికల నిర్వహణపై మామిడికుదురు మండల పార్టీ అద్యక్షుడు భగవాన్ అద్యక్షతన జరిగిన సమావేశంలో సూర్యరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు దాదాపు 100కు హామీలను మేనిఫెస్టో ద్వారా ప్రకటించడం జరిగిందన్నారు. వాటిలో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. సిఎం వైఎస్ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలుచేశారన్నారు. తాను పార్టీలకు అతీతంగా అనేక అభివద్ధి కార్యక్రమాలు చేశానని అన్నారు. కార్యక్రమంలో కటకంశెట్టి ఆదిత్య, సూరిశెట్టి బాబి,జిల్లెళ్ల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని ద్రాక్షారామ గ్రామానికి చెందిన పలువురు ముస్లిం యువత శుక్రవారం వైసిపిలో చేరారు. నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ వారికి పార్టీ కండువాలు వేస ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు వైసిపి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మరిన్ని మైనార్టీ సంక్షేమ కార్యక్రమాలు కొనసాగింపుకు వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

బూత్ ఇన్‌ఛార్జులతో ఎంఎల్ఎ వేగుళ్ల సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక టిడిపి కార్యాలయంలో 7, 8,15, 25, 26, 27 వార్డుల బూత్ ఇన్ ఛార్జ్‌లు, కుటుంబ సాధికార సారధులు, నాయకులు, కార్యకర్తలతో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధిష్టానం ప్రజాభివద్ధి కోసమే విధివిధానాలను రూపొందించిందని కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. కేశవరంలో గ్రావెల్ కొండను సైతం మాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాతర్లగడ్డలో నానాజీ ప్రచారం

ప్రజాశక్తి -కరప

జనసేన పార్టీ రూరల్ అభ్యర్థి పంతం నానాజీ శుక్రవారం పాతర్లగడ్డ గ్రామంలో మాజీ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారు లక్ష్మణరావు, బుంగ సింహాద్రి, మాజీ ఎంపిపి జి.శ్రీనివాసరావు, కోటగిరి మహేంద్ర బాబు, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, మద్దూరు స్వామి, బోగిరెడ్డి కొండబాబు, భోగిరెడ్డి గంగాధర్ పాల్గొన్నారు.

బిబి.పట్నంలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని బిబి.పట్నం పంచాయతీలో శుక్రవారం వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరుపుల సుబ్బారావు గడప గడపకూ వైసిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ఎక్కువ సంఖ్యలో సంక్షేమ పథకాలు రూపొందించి బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గొల్లు లక్ష్మణ్ మూర్తి, వైసిపి మండల అధ్యక్షుడు తాతాజీ, ఎస్.శ్రీను, సర్పంచ్ వాడాల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఛైర్‌పర్సన్ సత్యవతి, చలమయ్యతో సత్యప్రభ

అలమండతో సత్యప్రభ చర్చలు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఇటీవల వైసిపికి రాజీనామా చేసిన ఏలేశ్వరం ఛైర్‌పర్సన్ అలమండ సత్యవతి ఆమె భర్త చలమయ్యతో టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభ శుక్రవారం చర్చలు జరిపారు. టిడిపిలోకి రావలసిందిగా ఆమె వారిని ఆహ్వానించారు. కార్యకర్తలు కౌన్సిలర్లు అభిమానులతో చర్చించి ఏలేశ్వరం అభివృద్ధి కోసం సరైన నిర్ణయం తీసుకుంటామని ఆమెకు వారు హామీ ఇచ్చారు. సత్య ప్రభ వెంట ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, పెంద్ర శ్రీను, కోణాల వెంకటరమణ, యండగుండి నాగబాబు, నాయకులు సూతి బూరయ్య, వైభోగుల సుబ్బారావు యాదవ్, బెల్లాని శ్రీను తదితరులు ఉన్నారు.

పుల్లా సత్యనారాయణను సత్కరిస్తున్న గ్రామస్తులు

బాపనమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-మండపేట

పాలతోడు గ్రామ దేవత బాపనమ్మ అమ్మవారి ఆలయ 10వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామదేవత బాపనమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్త యేలేటి వెంకట్రావు దంపతులు, భక్తులు, దాతలు అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం కడియ పులంక సత్యదేవ నర్సరీ అధినేత, డాక్టరేట్, భారత్ కళారత్న అవార్డు గ్రహీత పుల్లా సత్యనారాయణ చంటియ్యను సత్కరిం చారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు అన్నందేవుల గోపాలరావు, నిమ్మలపూడి వీరన్న చౌదరి, సరాకులు అబ్బులు, యేలేటి వీర్రాజు, యేలేటి ఆనందరావు, అన్నందేవుల బుజ్జి, దొడ్డ వీరవెంకటరావు, పిల్లా పుల్లయ్య, పిల్లా నాగేశ్వరరావు, యాదగని విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-మండపేట

స్థానిక బురగుంట చెరువు వైఎస్ఆర్ పార్క్ లో శుక్రవారం మహాత్మా గాంధీ మండపేట వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. వాకర్స్ క్లబ్ నూతన అధ్యక్షులు కొన సత్యనారాయణ ఎంపికయ్యారు. కార్యదర్శిగా యోగా గురువు షేక్ అబ్బాస్ కోశాధికారి రావూరి సత్యనారాయణలు ఎన్నికయ్యారు. పట్టణంలో ప్రధాన పార్కుల్లో ఒకటైన వైఎస్ఆర్ పార్క్ ను తమ యూనియన్ ఐక్యత అందరి సహకారంతో సమస్యల పరిష్కారానికి కషి చేస్తామన్నారు. కార్యక్రమంలో లంక సత్యనారాయణ, తిరుశూల వెంకట్రావు, గంపల సత్యప్రసాదు, వీర్రాజు, వెంకటేష్ ఉన్నారు.

వెంకన్న ఆలయంలో కల్యాణాల రద్దు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కోనసీమ తిరుమల పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవ భాగంగా ఏప్రిల్ 5వ తేదీ నుంచి 9 తేదీ వరకు నిర్వహిస్తారు. స్వామి వారి. అధ్యయనోత్సవాలు .18 తేదీ నుంచి 24 తేదీ వరకు కల్యాణోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అష్టోత్తర పూజలు మరియు కళ్యాణాలు రద్దు చేస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే ఏప్రిల్ నెల 6 తేదీ మరియు 20వ తేదీ శనివారాలు సుప్రభాత సేవ రద్దు చేస్తున్నట్లు తెలియజేశారు.

కాకినాడ రూరల్

సమస్యలపై ప్రత్యేక మేనిఫెస్టో

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ నియోజకవర్గంలో సమస్యలపై ప్రత్యేకమైన మేనిఫెస్టోను రూపొందిస్తున్నట్లు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు తెలిపారు. శుక్రవారం రమణయ్యపేటలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులే విజయం సాధిస్తారన్నారు. కాపులకు ఎన్నో పథకాలు వారి అభివద్ధికి నిధులు కేటాయించిన చంద్రబాబుకే కాపుల మద్దతు ఉంటుందని దాసు చెప్పారు. సరిగ్గా 43 ఏళ్ల క్రితం ఇదే రోజున టిడిపి ఆవిర్భవించిందని తద్వారా ఎందరికో రాజకీయాల్లో ఉన్నత స్థానం లభించిందన్నారు. అందరినీ మోసం చేసిన వైసిపి, జగన్ అండ్ కంపెనీకి వీడ్కోలు పలకాలని దాసు కోరారు. కాకినాడ రూరల్ జనసేన అభ్యర్థి పంతం నానాజీ, నురుకుర్తి వెంకటేశ్వరరావు, బసవా ప్రభాకరరావు, సిరంగు శ్రీనివాస్, మాధవరపు శ్రీనివాసరావు, జంక్షన్ బాబ్జి, దూడల నాగభూషణ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వరుపుల సుబ్బారావు

ఎంఎల్‌సిని స్థానికేతరుడు అనడం తగదు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఎంఎల్‌సి అనంత ఉదయ భాస్కర్‌ను ఏలేశ్వరం నాయకులు స్థానికేతరుడు అనడం తగదని, వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల పార్టీకి రాజీనామా చేసిన ఏలేశ్వరం ఛైర్‌పర్సన్ ఎంఎల్‌సి పెత్తనం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారని, ఉదయ భాస్కర్ ఉభయ గోదావరి జిల్లాల్లో ఎక్కడైనా ప్రచారం చేయవచ్చన్నారు. ఎంఎల్‌సి ఉదయభాస్కర్ మాట్లాడుతూ ఏలేశ్వరం నగర పంచాయతీలో అవినీతిని బయటికి తీస్తామని, సామాన్యుడి ఇల్లు కట్టుకోవడానికి ప్లాన్ అప్రూవల్ నిమిత్తం రూ.లక్షలు గుంజేస్తున్నారని అన్నారు.

ఎన్నికల కోడ్‌పై సూచనలు చేస్తున్న ఎంపిడిఒ

ఎన్నికల కోడ్‌పై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్నికల సందర్భంగా కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంసిసి కన్వీనర్, ఎంపిడిఒ జి.ఉషారాణి అన్నారు. శుక్రవారం తాటిపర్తిలో ఆమె పోలింగ్ బూత్‌లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద ఆమె సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల కోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్వీప్ లక్ష్యంపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కె.రాజశేఖర్, విఆర్ఒ వెంకటేశ్వరరావు, పంచాయితీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మామిడికుదురు మసీద్‌లో ముస్లింల నమాజు

మసీదుల్లో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి -మామిడికుదురు

ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ లోని మూడవ శుక్రవారం నమాజ్ ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మామిడి కుదురులోని షియా జామియా మసీదు, సున్నీ జామియా మసీదు లలో ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా షబ్బర్ అలీ జయదీ, తారీక్ అన్వర్ రెజ్వి లు రంజాన్ మాసంలోని 18వ రోజు ప్రార్థనల ప్రాధాన్యతను వివరించారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు ఈ నమాజు ప్రార్థనలులో పాల్గొన్నారు. రెండు మసీదులు కూడా భక్తులతో కిటకిటలాడాయి.

బాధితులకు సాయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

స్థానిక శ్రీవెంకటేశ్వరా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, కళాశాల యాజమన్యం రెడ్డిపల్లిలో ఇటీవల అగ్ని ప్రమాదం బాధితులకు శుక్రవారం సాయం అందజేశారు. చుట్టుగుళ్ల పుణ్యవతి శ్రీను, తవిటిక దుర్గాదేవి, కష్ణ రెండు కుటుంబాలకు రూ.15వేల నగదు, కిరాణా, వంట సామగ్రి, కూరగాయలు, నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలు, పౌష్టికాహారం అందజేశారు. కరస్పాండెంట్ కెవిఆర్ఎన్. నరసింహారావు, ప్రిన్సిపల్ కె.మనోహర్, ఆంధ్ర సేవారత్న కరాటం ప్రవీణ్, కె.శ్రావణ్ దిలీప్, డాక్టర్ శ్రీరామచంద్ర మూర్తి ఉన్నారు.

యానాం వార్తలు

వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న సి ఎస్ శరత్ చౌహాన్

అధికారులతో సిఎస్ చౌహాన్ సమీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శరత్ చౌహన్ శుక్రవారం యానాం అధికారులతో సమావేశమై పలు అంశాలపై సమీక్ష జరిపారు. ఆయన పుదుచ్చేరి సిఎస్‌గా బాధ్యతలు చేపట్టిన తరవాత తొలిసారి యానాం పర్యటనకు విచ్చేశారు. ఈ మేరకు స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి మునుస్వామి ఛాంబర్‌లో ఆయా శాఖల అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఆయా శాఖల వారీగా సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. అధికారులకు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పరిపాలనాధికారి మునుస్వామితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ అతిథి గహం వద్ద చౌహాన్ పరిపాలనాధికారితో కలిసి మొక్కలు నాటారు.

చెరువును చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అడుగంటిన మంచినీటి చెరువులు

ప్రజాశక్తి-యానాం

నియోజకవర్గ ప్రజలకు ఈ వేసవి తాగునీటి కష్టాలు తప్పేలా లేవు వేసవికి ముందే చెరువులు నింపి స్టోరేజ్ చేయాల్సిన అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే వేసవి మొదట్లోనే చెరువులు అడుగంటాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లాడి సత్తిబాబు, అర్థాని దినేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులను తాగునీటితో పూర్తిగా నింపే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రోజురోజుకీ ఎండల తీవ్రత పెరుగుతున్నందున వృద్ధులు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని ప్రకతి వైద్యులు డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వేసవిలో నూనె పదార్థాలు, వేపుళ్లు, కారం, మసాలా వీలైనంతవరకు తగ్గించి తీసుకోవాలన్నారు. పుచ్చకాయ, ద్రాక్ష, కర్బూజ వంటి పండ్ల రసాలను సేవించాలన్నారు. చల్లని మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా బయటికి వెళ్లాల్సి వస్తే గొడుగు తీసుకువెళ్లాలని తెలిపారు. కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రేలంగి బాపిరాజు, ఎస్. శ్రీ నగేష్ పాల్గొన్నారు.

దొరబాబు విజయ సంకల్ప యాత్ర

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 27వ వార్డు పరిధిలో వైసిపి పెద్దాపురం అభ్యర్థి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో శుక్రవారం విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. యాత్ర సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, కౌన్సిలర్లు కనకదుర్గ, యండమూరి విజయలక్ష్మి, పప్పల దుర్గారావు, విడదాసరి రాజా, ఆరెళ్ల రాఘవ, కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ రఫీ పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

సార్వత్రిక ఎన్నికల పురస్కరించుకుని ఫిఫ్ట్ కార్యక్రమంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై శుక్రవారం రేషన్ డీలర్లు మరియు ఎండియు ఆపరేటర్లతో డిప్యూటీ తహసీల్దార్, శ్రీ మహ్మద్ ఇస్మాయిల్, ఆధ్వర్యంలో అవగాహన, ర్యాలీ శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ఓటు వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ప్రకటన

మా క్లయింట్ అయిన **M/s. గోదావరి కోచింగ్ సెంటర్,** Rep. మేనేజింగ్ డైరెక్టర్, **దేశెట్టి లావణ్య,** W/o. **దేశెట్టి రాంబాబు,** రాజమండ్రి ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ **M/s. గోదావరి కోచింగ్ సెంటర్** పేరు మీద 2011 నుండి ఉపాధ్యాయ ఉద్యోగాలకు కోచింగ్ ఇస్తూ అనేక అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ వస్తున్నారు.

సంస్థ ఎదుగుదలను ఓర్వలేని కొందరు సంస్థపై దుష్ప్రచారం చేయడానికి ప్రయత్నించుచున్నారు అని తెలిసినది. గోదావరి కోచింగ్ సెంటర్ అను సంస్థపై గాని, సంస్థ యాజమాన్యంపై గాని ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని మార్పిడి ఆడియోలు (లేదా) వీడియోలు చేసి Whatsapp మరియు Facebook వంటి సోషల్ మీడియాలలో దుష్ప్రచారం చేసిన యెడల నా క్లయింట్ తీసుకొనే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురు అని తెలియజేయడమైనది.

రాజమండ్రి
30-3-2024

కె.భరణికుమార్
అడ్వకేట్, రాజమండ్రి

St.John's College Of Education,
Rajamahendravaram, East Godavari District
(Affiliated to Adikavi Nannaya University, Approved by NCTE) Recognized by Govt., of A.P.

ADMISSION INTO B.ED. "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS

Applications are invited from the eligible candidates for B.Ed. Course Under Management Quota & Spot Admissions for the Academic year 2023-2024

College Status : **Non Minority**
Intake : **50**

COLLEGE VACANCY POSITION

Category A Left over Seats (Spot) : **28 + 5 (EWS)**
Category B Seats Management Quota : **12**

Eligibility - Bachelor Degree or P.G. with 50% marks for OC and 40% for BC, SC, ST With or Without Ed.CET-2023
Photo Copies : SSC, Intermetiate Marks, Degree or P.G Marks lists, O.Ds, Study Certificates (10th to Degree) and Caste Certificate, TC should be submitted to the college office by Personally between 10.00 A.M. to 4.00 P.M. or before 03-04-2024.

Contact : 93939 39789
93939 39678
Secretary & Correspondent
Date : 29-03-2024